బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి

- అప్పుల పేరుతో ఆరు గ్యారెంటీలపై వెనకడుగువేస్తున్న కాంగ్రెస్
- మాజీ మంత్రి కేటీఆర్ విడుదల చేసిన స్వేదపత్రంపై బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్య

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ స్వేదపత్రాన్ని టీవీలో వీక్షిస్తున్న నాయకులు

బచ్చన్నపేట, డిసెంబర్ 24 : పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఎంతగానో అభివృద్ధి చేశారని, ఇదంతా ప్రజల కళ్ల ముందు కనిపిస్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విడుదల చేసిన స్వేదపత్రం వివరాలను వారు ఆదివారం టీవీల్లో వీక్షించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గందమల్ల నరేందర్, మండల కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, కుర్మ సంఘం జిల్లా నాయకుడు జంగిటి సిద్ధులు, నాయకులు బొడిగం గోవర్ధన్ రెడ్డి, గుర్రాల అనిల్‌రెడ్డి, పెరుమాళ్ల యాదగిరి మాట్లాడారు. ఆంధ్రోళ్ల చేతిలో బందీ అయిన తెలంగాణను విముక్తి చేసిన ఉద్యమ నేత కేసీఆర్ అన్నారు. స్వరాష్ట్రాన్ని ప్రజలతో కలిసి సాధించిన కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చిన కేసీఆర్ సీఎం కాగానే నిరంతర ఉచిత విద్యుత్‌తోపాటు రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్‌కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు అమలు చేశారని తెలిపారు. జనగామ జిల్లాకు గోదావరి జలాలను తరలించి చెరువులు, కుంటలు నింపడంతో వేలాది ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం అయ్యాయన్నారు. జిల్లాల పునర్విభజనతో జనగామ ఎంతగానో అభివృద్ధి చెందుతున్నదన్నారు. నూతన కలెక్టరేట్ నిర్మాణంతోపాటు మెడికల్ కళాశాల మంజూరు చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో జిల్లా ఎంతగానో అభివృద్ధి చెందిందని, ఈ నేపథ్యంలో అప్పుల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి కేసీఆర్‌పై ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరన్నారు. ఆరు గ్యారెంటీలపై ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు.

ఓర్వలేకే బీఆర్ఎస్‌పై ఆరోపణలు

దేవరుప్పుల జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి

దేవరుప్పుల, డిసెంబర్ 24 : తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలిపి రాష్ట్రాన్ని దేశానికే అదర్శంగా నిలిపిన బీఆర్ఎస్ పాలనపై ఓర్వలేకే కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ స్వేదపత్రంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌ను టీవీలో వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంత సేపు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనలో అప్పులు చేశారని నిందలు వేయడమే తప్ప, అంతకు మించి ఆస్తులు పెంచిన విషయాన్ని చెప్పడంలేదన్నారు. సాగునీటి రంగంలో కేసీఆర్ విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చారని అన్నారు. అంధకారంలో ఉన్న రాష్ట్రంలో వెలుగులు నింపింది బీఆర్ఎస్ కాదా అని ఆమె ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతోనే అత్యధిక జిల్లాల్లో భూగర్భ జలాలు పెరిగాయన్నారు.

పారిశ్రామిక వేత్తలకు ఎవరికైనా ఆస్తులతోపాటు అప్పు ఉంటుందని, అదే తరహాలో తెలంగాణలో అభివృద్ధితోపాటు అప్పులు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రగతిని చూసే అనేక బ్యాంకింగ్ సంస్థలు రుణాలిచ్చేందుకు ముందుకు వచ్చాయన్నారు. ప్రజలకిచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సూచించారు.


దేవరుప్పులలో టీవీ చూస్తున్న జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి దంపతులు

మాట్లాడుతున్న ఆర్‌బీఐ కౌన్సిలర్ రవివర్మ

'ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి'

లింగాలఘనపురం, డిసెంబర్ 24 : ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అధికారులు కోరారు. భారత్ వికసిత సంకల్ప యాత్రలో భాగంగా లింగాలఘనపురం, కొత్తపెల్లి గ్రామాల్లో ఆదివారం సమావేశాలు నిర్వహించారు. పీఎం జన్‌ధన్‌యోజన, సురక్షయోజన, ముద్ర యోజన తదితర పథకాలపై వివరించారు. కార్యక్రమంలో ఆర్‌బీఐ కౌన్సిలర్ రవివర్మ, గ్రామీణబ్యాంకు క్షేత్ర సహాయకుడు వీరాంజనేయులు, సీసీ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ కిరణ్, లింగాలఘనపురం, కొత్తపెల్లి సర్పంచులు సాదం విజయమనోహర్, తుంగ స్రవంతీనాగరాజు, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, సంతోషి, కారోబార్ బోయిని సురేశ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ ఇందిర, ఆశ వర్కర్లు వరమ్మ, పద్మ, సుగుణ, ధనలక్ష్మి, ఏఎన్ఎంలు, వీవోఏలు తహరాబేగం, స్వాతి, పద్మ, బాబు, రేఖ, శ్రీదేవి పాల్గొన్నారు.

వేలంతో రూ.2.02 లక్షల ఆదాయం

లింగాలఘనపురం, డిసెంబర్ 24 : ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరో భద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని జీడికల్ సీతారామచంద్రస్వామి ఆలయానికి కొబ్బరికాయల విక్రయ టెండర్ ద్వారా రూ.2.02 లక్షల ఆదాయం సమకూరింది. దీనికి సంబంధించిన వివరాలను ఆలయ ఈవో శేషుభారతి ఆదివారం విలేకరులకు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శనివారం రాత్రి దేవాదాయశాఖ భువనగిరి ఇన్‌స్పెక్టర్ సుమతి సమక్షంలో కొబ్బరికాయల వేలం నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో పూజారులు మురళీధరకృష్ణమాచార్యులు, భార్గవాచార్యులు, సిబ్బంది కేకే రాములు, భరత్‌కుమార్, మల్లేశం పాల్గొన్నారు.

పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, డిసెంబర్ 24 : తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ (టీఎస్‌డబ్ల్యూఆర్), గిరిజన, మహాత్మా జ్యోతిరావు పూలే (ఎంజేపీ) గురుకుల పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం (2024-25) 5వ తరగతితోపాటు ఇంటర్‌లో ప్రవేశం పొందడానికి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయా గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్లు కనగాల శ్రీనివాస్‌రావు, ఎం అనిత తెలిపారు. ఈ మేరకు ఆదివారం వారు వేర్వేరు ప్రకటనలు చేశారు. వచ్చే ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లాలో ఎంపిక చేసిన కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష ఉంటుందని వారు పేర్కొన్నారు. అభ్యర్థులు వచ్చే నెల జనవరి 6వ తేదీ వరకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ https:/tswreis.ac.in లేదా https:/ tgtgurukulam.telangana.igov.in లేదా https:/mjptbcwreis.t elangana.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో ప్రవేశానికి https:/tsswreisjc.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా వచ్చే నెల 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 180042545678లో లేదా సెల్ నంబర్ 7993456814/9963185244లో సంప్రదించాలని వారు పేర్కొన్నారు.


ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎస్సై రఘుపతి

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రఘునాథపల్లి, డిసెంబర్ 24 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎంపీపీ మేకల వరలక్ష్మి, జడ్పీటీసీ అజయ్, ఎస్సై రఘుపతి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం టూర్స్ అండ్ ట్రావెల్స్‌ను ఎస్సై రఘుపతి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనం కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఆర్‌సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్ కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడుపొద్దన్నారు. ట్రావెల్స్‌కు వచ్చే ప్రయాణికులపై డ్రైవర్లు మర్యాదగా వ్యవహరిస్తూ గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, నాయకులు నామాల బుచ్చయ్య, కొయ్యడ మల్లేశ్, కావటి యాదగిరి, విజయభాస్కర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, గుడి రాంరెడ్డి, కోళ్ల రవిగౌడ్ పాల్గొన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు

విజేతలకు బహుమతులందించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

విజేతకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ చౌరస్తా, డిసెంబర్ 24 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో శనివారం జనగామలోని జూబ్లీ గార్డెన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. సోలో, గ్రూపు విభాగాల్లో జానపద నృత్యం, జానపద గేయాలు, లైఫ్ స్కిల్ కాంపోనెంట్‌లో వ్యాసరచన, పోస్టర్ మేకింగ్, వ్యక్తృత్వ, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. జానపద నృత్యం (గ్రూపు డ్యాన్స్)లో ప్రథమ బహుమతి ఎం కోమలత అండ్ టీమ్, విద్యార్థి బీ రాంచరణ్, జానపద నృత్యం(సోలో)లో ప్రథమ డీ కావ్య, ఆర్ అంజలి విజేతలుగా గెలుపొందారు. జానపద గేయాలు(గ్రూపు)లో ప్రథమ జీ సునీల్, ద్వితీయ ఎన్ ప్రత్యూష, సోలో విభాగంలో ప్రథమ వీ శివ, ద్వితీయ విజేత గణేశ్, వ్యాస రచనలో ప్రథమ కే సుశ్మిత, ద్వితీయ జీ మనోహర్, పోస్టర్ మేకింగ్‌లో ప్రథమ టీ విక్రమ్, ద్వితీయ పీ శృతి, వక్తృత్వ పోటీల్లో ప్రథమ పీ అంకిత, ద్వితీయ ఎన్ ప్రవళిక, ఫొటోగ్రఫీలో ప్రథమ కే హారిక, ద్వితీయ ఏ దివ్య గెలుపొందారు. విజేతలు త్వరలో నిర్వహించే రాష్ట్ర స్థాయి యువజన పోటీలకు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య, జిల్లా యువజన, క్రీడల అధికారి (ఇన్‌చార్జి) రంగాచారి, కౌన్సిలర్ జక్కుల అనిత, చెంచారపు పల్లవి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, గురువులు

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

బచ్చన్నపేట, డిసెంబర్ 24 : మండలంలోని పోచన్నపేట ఉన్నత పాఠశాలలో 2006-07లో పదో తరగతి చదివిన పూర్వ విదార్థులు ఆదివారం మండల కేంద్రంలోని లిమ్రా గార్డెన్స్‌లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అపూర్వ సమ్మేళనంలో చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. నాడు పాఠాలు చెప్పిన గురువులు బాలకుమార్, ఐలయ్య, అశోక్‌కుమార్,రవీందర్, సబిత, కిషన్, వేణుగోపాల్‌ను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చింతపండు బాలకృష్ణ, తుప్పతి భాస్కర్, ఇండ్ల తారక్, మట్టి సందీప్, సంగాని శ్రీకాంత్, ఆరె హరి, బడికె మహేశ్, శివకుమార్, నరేందర్, మల్లేశ్, పరిదె ఎల్లేశ్, షాజహాన్, ఉమా,దీప్తి రేణుక, నిరోషా తదితరులు పాల్గొన్నారు.


రామవరంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

రామవరంలో..

కొడకండ్ల : మండలంలోని రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006కు చెందిన పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు పాఠాలు బోధించిన గురువులను సత్కరించారు. నాటి స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా మైక్ సెట్‌ను పాఠశాలకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ వెంకటేశ్వర్లు, అంజనేయులు, రవీందర్ , సోమనారాయణ, ఎస్ ఉపేందర్, వెంకటయ్య, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

'పెరికలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి'

బచ్చన్నపేట, డిసెంబర్ 24 : పెరికలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో పెరిక కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేశామని సొసైటీ కార్యదర్శి సుంకరి ఆనంద్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన బోడకుంటి అంజయ్య వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని ఆదివారం పెరిక సంఘం నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. ఆనంద్ మాట్లాడుతూ అంజయ్య సొసైటీ సభ్యుడిగా ఉన్నందున వారి కుటుంబానికి రూ.10వేలను అందించినట్లు తెలిపారు. రాబోయే కాలంలో బ్యాంకును సైతం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాలసిద్ధులు, జిల్లా అధ్యక్షుడు ముత్తినేని వెంకటరమణ, మంచాల వెంకటయ్య, వివేక్, మాడిశెట్టి కృష్ణమూర్తి, మల్యాల హరినాథ్, మంచాల సంతోష్, దాచెపల్లి మల్లేశం, ముద్దసాని అనిల్, కంటెం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

'పేదలకు సాయం చేయడమే లక్ష్యం'

బచ్చన్నపేట, డిసెంబర్ 24 : పేద ప్రజలకు సాయం చేయడమే తన జీవిత లక్ష్యమని బీఆర్ఎస్ నేత, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి శివరాత్రి రాజయ్య ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. 50 కిలోల బియ్యం అందించారు. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పుట్టిన ఊరికి సేవ చేయాలనే తపనతోనే కేబీఆర్ ఫౌండేషన్ స్థాపించామన్నారు. గ్రామంలో లక్షలు వెచ్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, దుర్గమ్మ ఆలయం, బొడ్రాయి వద్ద అభివృద్ధికి తనవంతు సాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొమ్మెన ఆంజనేయులుగౌడ్, వివిధ పార్టీల నాయకులు ఆల్వాల నర్సింగరావు, గంగరబోయిన ఉప్పలయ్య, రాగీరు సత్యనారాయణ, బావండ్లపల్లి యాదగిరి, కర్రె నర్సయ్య, దండుగుల వెంకటేశ్ పాల్గొన్నారు.

'కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలి'

పాలకుర్తి, డిసెంబర్ 24: పార్లమెంట్‌పై జరిగిన దాడికి బాధ్యత వహించి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్‌పై జరిగిన దాడి విషయంలో కేంద్రాన్ని వివరణ కోరిన ప్రతిపక్ష ఎంపీలు 146 మందిని సస్పెన్షన్‌కు గురి చేయడం ప్రధాని మోదీ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. పార్లమెంట్‌పై దాడి విషయంలో గందరగోళం సృష్టించేందుకు కారణమైన బీజేపీ ఎంపీని వెంటనే బర్తరఫ్ చేయాలని ఆయన కోరారు.

ఆటో డ్రైవర్ల ఉపాధి కోసం పోరాటం

యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారయ్య

జనగామ చౌరస్తా, డిసెంబర్ 24 : ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి ఆటో డ్రైవర్ల పొట్టకొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పలు ఆటో అడ్డాల వద్ద యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఆటో డ్రైవర్ల కుటుంబాల ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు ప్రతినెలా ప్రభుత్వం రూ.15వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఆర్టీసీలో డ్రైవర్లు, హెల్పర్లుగా ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఆటోవాలాల సేవలను ప్రభుత్వ సంస్థల్లో వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింగం, యూనియన్ నాయకు లు అంజద్, రమేశ్, పరశురాములు, మోహిన్, అ స్లాం, సర్వర్, సులేమాన్, ఆరిఫ్, కృష్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Computer Operators, GNM Nurses, OT-Technicians & Compounders. Cont: Guardian Hospital, Opp: L.B. College, Warangal. Time: 12pm to 2 pm.
NTW-0325

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314383

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

విద్యుత్ కాంతుల వెలుగుల్లో సెయింట్ పీటర్స్ క్యాథోలిక్ చర్చి

రఘునాథపల్లిలో ముస్తాబైన చర్చి

క్రిస్మస్ వేడుకలకు చర్చీల ముస్తాబు

జనగామ చౌరస్తా/రఘునాథపల్లి, డిసెంబర్ 24 : యేసు జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంతోపాటు రఘునాథపల్లి మండలంలోని పలు చర్చీల్లో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా రెండు రోజుల ముందు నుంచే చర్చీలను సుందరంగా ముస్తాబు చేశారు. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై రఘునాథపల్లి మం డల కేంద్రంలోని లూర్థామాత చర్చి రంగురంగుల విద్యుత్ దీపాలతో చూపరులను ఆకట్టుకుంది. యేసు పశువుల పాకలో జన్మించిన చిత్రాలతో పాటు దైవదూతలు, యేసును చూసేందుకు తూర్పుదేశం నుంచి వచ్చిన జ్ఞానుల చిత్రాలను క్రైస్తవులు తిలకించేలా ఏర్పాటు చేశారు. జనగామలోని ఉన్నపుర తెలుగు బాప్టిస్ట్, ది అబండెంట్ లైఫ్, సెయింట్ పీటర్స్ క్యాథోలిక్, ఇమ్మాన్యూయేల్ చర్చీల్లో సోమవారం క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు.

బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందజేత

దేవరుప్పుల, డిసెంబర్ 24: మండలంలోని చింత బావి తండాలో శనివారం కున్సోత్ మధుకర్ ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఈ నేపథ్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ నా యకులు బాధిత కుటుంబానికి ఆదివారం ని త్యావసరసరుకులు అందించారు. కాంగ్రెస్ మండల నాయకుడు రెడ్డిరాజుల రమేశ్ నేతృత్వంలో ధరావత్ తండా గ్రామశాఖ అధ్యక్షు డు రాజేందర్, యూత్ అధ్యక్షుడు కిరణ్, సా విత్రి, కీమానాయక్ బాధిత కుటుంబాన్ని ప రామర్శించి బియ్యం, నెలకు సరిపడా నిత్యావసరాలు అందించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి బా ధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీతారాపురం నాయకులు నిమ్మల గణేశ్, ఆలకుంట్ల ప్రవీణ్, చింత శ్రీకాంత్ పాల్గొన్నారు

కేంద్ర సెన్సార్ బోర్డు అడ్వయిజరీ మెంబర్‌గా కోటేశ్వర్

కొడకండ్ల, డిసెంబర్ 24 : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వయిజరీ ప్యానెల్ మెంబర్‌గా మండల కేంద్రానికి చెందిన సుంకరనేని కోటేశ్వర్‌ను నియమించారు. దీనికి సంబంధించి హైదరాబాద్‌లోని రీజినల్ ఆఫీసర్ శిఫాలి ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా కోటేశ్వర్ విలేకరులతో మా ట్లాడుతూ తనను సెన్సార్ బోర్డు సభ్యుడిగా నియమించడం సం తోషంగా ఉందన్నారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ నాయకులకు రుణపడి ఉంటానన్నారు. తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

బస్సును ఢీకొన్న బైకు : ఇద్దరికి గాయాలు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 24 : మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన అనంతపురం కృష్ణ, మహేశ్వరి దంపతులు రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన ఫంక్షన్‌కు హాజరయ్యారు. తిరిగి వస్తుండగా రాఘవాపూర్ జాతీయ రహదారిని క్రాస్ చేస్తూ ఆర్టీసీ బస్సును ఢీకొన్నారు. ఈ ఘటనలో వారికి స్వల్ప గాయాలు కాగా 108 అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

గాయపడిన దంపతులను తరలిస్తున్న 108 సిబ్బంది

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ

విద్యార్థులకు సైకిళ్లను అందిస్తున్న రాపోలు శేషారెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 24 : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నాలుగు వందల మంది విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను అందించినట్లు హనుమకొండ రోటరీ క్లబ్ అధ్యక్షుడు రవీంద్రనాథ్ తెలిపారు. ఆదివారం వరంగల్ మార్కెట్ యార్డ్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలకు ప్రతి రోజూ రెండు కిలోమీటర్ల దూరం నుంచి వచ్చే నిరుపేద విద్యార్థినులకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా 400ల సైకిళ్లు అందించినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామ హైస్కూల్ హెచ్ఎం కౌడ రాజేందర్ కోరిక మేరకు స్థానికుడైన రాపోలు శేషారెడ్డి తాటికొండ హైస్కూల్‌లో 6నుంచి 9వ తరగతి చదువుతున్న 22మంది విద్యార్థినులకు రోటరీ క్లబ్ సహకారంతో సైకిళ్లను అందించినట్లు శేషారెడ్డి తెలిపారు. గతంలో ఇదే పాఠశాలకు సుమారు ఆరు లక్షలతో తన తండ్రి రాపోలు వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం వాటర్ ప్లాంట్ అందించినట్లు శేషారెడ్డి తెలిపారు. రోటరీక్లబ్ సెక్రటరీ శిరీష్, పాఠశాల హెచ్ఎం కౌడ రాజేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్నారపు పరశురాములు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 24 : ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు కేంద్ర ప్రభుత్వంపై తమ న్యాయ పోరాటం ఆగదని టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జి కన్నారపు పరశురా ములు అన్నారు. ఆదివారం జనగామ మండలం పెద్దరాంచర్లలో ఎమ్మార్పీఎస్ టీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య నాయకత్వాన్ని బలపరుస్తూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్యఅ తిథిగా హాజరైన పరశురాములు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని బీజేపీ నేతలు ప్రకటించి మోసం చేశారని తెలిపారు. దీనిపై ఇటీవల ప్రధాని న రేంద్ర మోదీ మాదిగలకు మాటిచ్చినా అమలుకు నో చుకో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మాదిగలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పెద్దరాంచర్ల గ్రామ గౌరవ అధ్యక్షుడిగా బొంకూరి రవికుమార